# కాకి పొదిగిన కోయిల

## సరిపండు




ప్రకాశరావు ఇన్‌కంటాక్సు డిపార్ట్‌మెంట్‌లో పనిచేసి రిటైరయ్యాడు. అనారోగ్యంతో బాధపడు తున్న అతను మొదటి భార్య కొడుకు డాక్టర్ వినయమోహన్ దగ్గర వున్నాడు. రాత్రి భోజనమ యిన తర్వాత వరండాలో పడక కుర్చీలో పడుకొని ఆకాశంలో ప్రశాంతంగా సాగిపోయే మబ్బుల్ని చూస్తున్నాడు. ఆ మబ్బుల మధ్య అక్కడక్కడ మెరిసే నక్షత్రాలు.. స్వార్థ పిశాచమావహించిన మనుష్యుల మధ్య మానవత్వంతో వెలిగిపోయే మహనీయమూర్తుల్లా కన్పిస్తున్నాయి. గాలి వాటుకు తేలిపోయే మేఘాల్లానే అతని ఆలోచనలు కూడా గత జ్ఞాపకాల్ని చీల్చుకుంటూ వెళ్ళిపోయాయి.

❧ ❧

ఆరోజు తను ఆఫీసు పనిమీద హైద్రాబాద్ వెళ్ళి వస్తున్నాడు. అది రిజర్వేషన్ కంపార్ట్‌మెంటు. తను తప్ప మరెవ్వరూ లేరు. నిద్రలో ఎందుకో మెలకువ వచ్చి లేచేసరికి, ఎక్కడ ఎక్కిందో తన సీటు ఎదురుగా వున్న బల్లమీద కిటికీమూలగా ఒదిగిపోయి కూర్చుండి ఓ పాతికేళ్ళ అమ్మాయి మోకాళ్ళమీద తలపెట్టుకొనివుంది ఆమె. ఉంగ రాలు తిరిగిన జుట్టు ఆమె చెంపలమీదుగా కాళ్ళ మీదకు వ్రేలాడుతోంది. చాలాసేపటివరకూ అలానే కూర్చుంది. తను కూడా పలకరించలేదు. ఏడుస్తు న్నట్టుగా ఎక్కిళ్ళు విన్పించడంతో మాట్లాడకుండా వుండలేకపోయాడు.

"అమ్మాయ్... ఎందుకే ఏడుస్తున్నావ్? తన మాటలకి ఉలికిపడి తల పైకెత్తి చూసింది. జ్యోతుల్లా ఎర్రగా మెరుస్తున్నాయి రెండు కళ్ళూ. చెంపల మీదుగా కన్నీరు కారుతోంది. తనని కాద న్నట్లుగా తలవంచుకుంది మళ్ళీ.


మరలా తనే అన్నాడు "ఎందుకమ్మా బాధపడ్తు న్నావ్? ఒక్కదానివే వెళ్తున్నావు. సామానేమైనా పోయిందా?" కాదన్నట్లు తల అడ్డంగా వూపింది, అలా వుండగానే. "మీ వాళ్ళెవరైనా....." ఆ వాక్యాన్ని పూర్తి చెయ్యచ్చో... కూడదో అన్న సంధిగ్ధంలో మధ్యలోనే ఆపేసాడు. మళ్ళీ మొదటి జవాబే!

"మరెందుకమ్మా ఏడుస్తున్నావ్. నాతో చెప్పు. నా చేతనయిన సహాయం చేస్తాను." అనునయంగా అన్నాను. ఆమె తల ఎత్తలేదు. జవాబివ్వలేదు.

"ఫర్వాలేదమ్మా. నాతో చెప్పటాన్కి బిడియ పడద్దు. నీ అన్నయ్యననుకో..." చివాలున తల ఎత్తింది. వర్షించే ఆ కన్నుల్లో మెరుపులా వెలుగు. మెరుపు వెనుక చీకటిలా మళ్ళీ నిరాశ.

"నా గురించి తెలిస్తే... ఇప్పుడన్నారే అన్నయ్య నని... మళ్ళీ అనరు" మెల్లిగా విన్పించాయి మాటలు.

నవ్వాడు తను. "నువ్వేలాంటి కథలు చెప్పినా.. నేను అదేమాట పదే పదే అంటాను. చెప్పామ్మా"



## బాడీ లాంగ్వేజ్

సునీల్‌శెట్టి సూపర్‌స్టార్ కాకపోయినా ఆడియన్స్‌లో సూపర్ రెస్పాన్స్ ఉంది. ముఖ్యంగా యూత్‌లో. ఈ మధ్య ఒక ఇంటర్వ్యూలో 'నేనెప్పుడూ స్టార్‌డమ్ సంపాదించడం కోసం వెంపర్లాడలేదు.. అలాగే నేను నటించిన సినిమాల్ని ప్రమోట్ చేసుకోవడం కోసం చీప్ గిమ్మిక్స్ ప్లే చేయనూ లేదు. నేను చేసిందల్లా నాకు నచ్చిన చిత్రాల్లో... నచ్చిన పాత్రలు చెయ్యడమే. ఊపిరాడనంత బిజీగా నేను లేను.... ఉండలేను కూడా. నా మనసులో ఉన్నది నా ముఖంలో కనిపిస్తుంది. నన్ను చూసి నా మనసులో ఏముందో ఇట్టే కనిపెట్టగలరు అదే బాడీ లాంగ్వేజ్.

నా మాటలు ఆమెకు కొంచెం నమ్మకం కలిగినట్టున్నాయి. తన గురించి చెప్పడం మొదలుపెట్టింది.

* * *

శేఖరం బావంటే తనకెంతో యిష్టం. చిన్నప్పట్నుంచి ఒకే స్కూల్‌లో చదవడం, ఎదురెదురు ఇళ్ళు కావటం మూలాన కల్సి ఆడుకోవడం, కల్సి షికారుకెళ్ళడం, కల్సి సినిమాలకెళ్ళడం. ఒక్కక్షణం యిద్దరూ వదిలి ఉండేవారుకాదు. ఏ చుట్టరికమూ లేకపోయినా రెండు కుటుంబాల మధ్య మంచి స్నేహముండేది. తన తండ్రి శేఖరం తండ్రి కల్సి వ్యాపారం చేసేవారు. కుటుంబాల మధ్య వున్న అవగాహన తమ స్నేహానికి ఆటంకాలేవీ కల్గించలేదు. వయసుతోపాటు చదువులు పెరిగాయి. చనువులూ పెరిగాయి. మేడ్‌ఫర్ ఈచ్ అదర్ అనే వారందరూ మా జంటను చూసి. పెద్దవాళ్ళకీ అదే అభిప్రాయం వుంది కాబోలు ఆ మాటల్ని ఎవరూ ఖండించలేదు. నవ్వి ఊరుకొనేవారు.

అంతా అనుకున్నట్టు జరిగితే అసలు జీవితంలో బాధలే ఎవరికీ తెలీకపోను. అలా జరగక పోవడమే సృష్టి విచిత్రమనుకుంటాను. చీకటి ఉన్నప్పుడే కదా వెలుగు గొప్పతనం తెలిసేది. బాధలనేవి ఉండడం మూలానే సుఖాల సౌఖ్యం తెలిసేది. అనుకోకుండా వ్యాపార వ్యవహారాల్లో అంకుల్‌కీ, నాన్నగారికీ మాటపట్టింపులు రావడంతో బిజినెస్‌లో విడిపోయారు. ఎవరికివారే తమ వ్యాపారం చూసుకోవడాన్కి నిర్ణయించుకున్నారు. అలానే కుటుంబాల్లోనూ దూరాలు ఏర్పాటుచేసారు.

కలసిన రెండు మనసులు విడిపోవడం... బిజినెస్‌లో చేసుకున్నంత తేలిక కాదనుకున్నాను. కానీ నా ఊహ తప్పని నిరూపించాడు శేఖరం. అప్పటికే ఒకరికొకరంగా ఏకమైపోయాం. నాలో చూడవలసిన అందాలేమీ మిగలలేదు అతనికి. అయినా తనకేం అతను మగవాడు. తన సంగతేమిటి? తను ఆడది. అదేమాట తండ్రితో చెప్పింది. ఆలోచించారు ఆయన. ఆడపిల్లతండ్రిగా ఆయన బాధ్యత గుర్తించారు. అంకుల్ దగ్గరకి వెళ్ళారు ఒక పెళ్ళి కావలసిన ఆడపిల్ల తండ్రిగా.

కానీ... అవమానం పొంది తిరిగివచ్చారు. తన ప్రాణంలో ప్రాణమని... తన తోడిదే లోకమని... ఇంకా ఏమేమో అన్న శేఖరం.... తన తండ్రిమాట కాదనలేనన్నాడట. మానసికంగా కృంగిపోయారు నాన్న- అమ్మ ఆవేదనకు అంతులేదు.

అప్పుడే వచ్చాడు మిలట్రీలో వున్న మావయ్య. ఇంకా పెళ్ళి కాలేదు. శలవులో కొద్దిరోజులుండి పోదామని వచ్చాడు. వచ్చిన దగ్గర్నుంచీ గమనిస్తూనే వున్నాను. నా వంక అదోలా చూడ్డం. ఒంటరిగా దొరికితే తాకడానికి ప్రయత్నించడం, తప్పించుకొని తిరుగుతూనే వున్నాను అమ్మ వెనక. అయినా ఆ రోజు.... అతన్నుండి తప్పించుకోలేకపోయాను. అమ్మ నాన్న ఎవరింట్లోనో ఫంక్షనేదో వుందని వెళ్ళారు. ప్రొద్దుటే ఎక్కడికో వెళ్తున్నానని వెళ్ళిన మావయ్య వాళ్ళు వెళ్ళిన కాస్సేపటికి తిరిగొచ్చాడు.

ఒంటరిగా... నా గదిలో మంచం మీద పడుకొని ఏదో పుస్తకం చదువుకుంటున్నాను. మెడ దగ్గరగా వెచ్చని ఊపిరి తగిలి చటుక్కున లేవబోయాను..బలంగా నా మీదకి వంగి లేవకుండా చేశాడు. పశువులా మీదపడిన అతని మిలట్రీ బలం ముందు నా ప్రయత్నం ఎందుకూ పనికిరాలేదు. గింజుకున్నాను, బతిమాలాడాను. చేతులెత్తి మ్రొక్కాను. అయినా జాలి కలగలేదు మావయ్యకి. పైగా "ఎవరికీ తెలీదుగా. ఆ శేఖరం గాడికంటే తీసిపోయానా" అంటూ నవ్వాడు.

తన శలవయిపోయిందని, వెళ్ళిపోతానన్న మావయ్యని అడిగింది అమ్మ, నన్ను పెళ్ళి చేసుకోమని. పెళ్ళుమని నవ్వాడు. "బలేదానివే అక్కా. శేఖరంతో తిరిగినదాన్ని నేనెలా చేసుకోనే. అయినా నేను పెళ్ళి చేసుకోకూడదని నిర్ణయించుకున్నానే. బ్రహ్మచారిగా యిలా దేశసేవలో జీవితం గడిపెయ్యాలని వుంది." అని వెళ్ళిపోయాడు ఆ దేశ భక్తుడు.

ఆ తర్వాత పరిచయమైంది రాఘవరావుతో. నా కథంతావిని ఎంతో జాలిపడ్డాడు. మరెంతో సానుభూతి చూపించాడు. తన జీవితమే స్త్రీ సంక్షేమానికి అంకితం చేశానన్నాడు. 'స్త్రీ సంక్షేమాలయాల్ని' నడుపుతున్నానన్నాడు. అతని మాటలకి నాన్నగారు కూడా ఎంతో ఆనందించారు. అతను నడుపుతున్న సంక్షేమాలయాలకి నాన్నగార్ని తీసుకువెళ్ళి చూపించాడు. అక్కడకు జరిగే మీటింగులకి ఆహ్వానాలు పంపి దగ్గరుండి తీసుకెళ్ళేవాడు.

అవన్నీ చూసి నిజమని నమ్మి అతనితో పెళ్ళి చేసారు. పెళ్ళయిన ఏడాదికి తెల్సింది అతని నిజస్వరూపం. అతను నడిపే సంక్షేమాలయాల వెన్క జరుగుతున్న తతంగం. అప్పటికే పరిస్థితి నాచెయ్యి దాటిపోయింది. నన్ను బొంబాయి సేట్‌కి అమ్మేశాడు. బయటి ప్రపంచం తెలీకుండా నన్ను బంధించాడు ఆ సేట్. తన వ్యాపార వ్యవహారాల్లో అధికారుల్ని తన దారికి తెచ్చుకొనేందుకు ఓ పావులా వాడుకున్నాడు- నన్ను చిత్రహింసలు పెట్టి.

రెండేళ్ళపాటు తన దగ్గర వుంచుకొని తర్వాత వ్యభిచార గృహాన్ని నడిపేవాళ్ళకి అమ్మేశాడు. మరో ఏదాడి గడిచేసరికి మళ్ళీ మరొకళ్ళకి అమ్మకం చేశారు. వాళ్ళు తీసుకువెళ్తుండగా స్టేషన్‌లో వాళ్ళ కళ్ళు కప్పి కదులుతున్న యీ రైలెక్కాను. ఇప్పుడు చెప్పండి. ఇందాక అన్నారే అన్నయ్యనని. ఇప్పుడనగలరా. చెల్లెమ్మా... అని పిలవగలరా..." పొంగిపొర్లుకొస్తున్న దుఃఖాన్ని దిగమింగలేక ఒక్కసారిగా బావురుమంది.

"చెల్లెమ్మా.... అని పిలవగలనమ్మా..." విస్మయంతో చూసింది ఆమె నావంక. "అవునమ్మా. మనిషికి ప్రధానమైనది మనసు నీ దేహానికంటిన మలినం నీ మనసు కంటలేదు. ఇందులో నీ తప్పేముంది. ప్రేమించడం నేరం కాదు. ప్రేమించిన మనిషి నిన్ను మోసం చేసి తన పశుత్వాన్ని నిరూపించుకున్నాడు. ఊరుకోమ్మా... ఊరుకో!" ఓదార్పుగా ఆమె తలపై చేయివేసి ఆమెను బెంచీ మీద పడుకోబెట్టాడు ప్రకాశరావు. మెల్లగా నిద్రలోకి జారుకుంది ఆమె.

* * *

వైజాగ్ చేరేసర్కి ఉదయం ఎనిమిది గంటలు దాటుతోంది. ఓ హోటల్‌లో రూం తీసుకొని ఆమెను సాయంత్రం తను వచ్చేవరకు ఆ

రూమ్‌లో వుండమని చెప్పి తను తయారై తిన్నగా ఆఫీసుకి వెళ్ళిపోయాడు ప్రకాశరావు. తను ఆఫీసులోనే పనిచేస్తున్న శాతకర్ణి యింట్లో ఓ వాటా ఖాళీగా వుంటే అతనికి అన్ని విషయాలూ ఏమీ దాపరికం లేకుండా చెప్పి అతన్ని ఒప్పించి ఆ వాటా అద్దెకు తీసుకున్నాడు. సాయంత్రం ఆఫీసు అవగానే ఆమె దగ్గరకు వెళ్ళి, రూం ఖాళీ చేసి ఆమెను శాతకర్ణి యింట్లో దింపాడు. కావలసిన సామాన్లు, సరుకులు కొన్నాడు. వాటితోపాటుగా ఆమెకు కట్టుకొనేందుకు, వాడుకొనేందుకు కావలసిన బట్టలు, దుప్పట్లు అన్నీ తీసుకున్నాడు.

ఆమె పేరు అరుణ. ఆమెకు రైల్లోనే తన గురించి వివరంగా చెప్పాడు ప్రకాశరావు.

ఇన్‌కంటాక్సు ఆఫీసులో పని చేసే ప్రకాశరావుకి జీతం నాలుగంకెలమీదుంటుంది. అదికాక తండ్రి యిచ్చిపోయిన ఆస్థిపాస్తులు బాగానే వున్నాయి. తన హోదాగల ఉద్యోగాన్ని, తన వెనుక వున్న సంపదని చూసి ఎందరో ముందుకువచ్చారు మా పిల్లనిస్తామంటే మా పిల్లనిస్తామంటూ. లక్షల్లో కట్నాల రేట్లు నిర్ణయిస్తూ.

అయినా అతనెవ్వరినీ అంగీకరించలేదు. అందుకు కారణం అతని తండ్రి ఆఖరి కోరికగా అక్క కూతురు మంజులను పెళ్ళి చేసుకోమనడం. ఆమెనతడు కూడా మనస్ఫూర్తిగా ప్రేమించడం. తన నిర్ణయానికి అక్క బావలెంతగానో సంతోషించారు. వైభవంగా పెళ్ళి జరిగిపోయింది. హైదరాబాద్ ట్రాన్స్‌ఫర్ కావడంతో కొత్త కాపురం భాగ్యనగరంలో ప్రారంభించాడు. రోజులు క్షణాల్లా గడిచిపోయేవి. ఆఫీసునుంచి యింటికి వచ్చేసరికి అందాల పోగులా ఎదురువచ్చే మంజులను చూసేసరికి ఆఫీసులోపడ్డ శ్రమనంతా మర్చిపోయేవాడు. అలసటగా సోఫాలో కూలబడిన తన ప్రక్కనే కూర్చుని నుదుటిమీద పట్టిన చెమటను చీర చెంగుతో తుడుస్తుంటే, ఎదకు దగ్గరకు వచ్చిన ఆమెను గుండెలకు హత్తుకుంటే సిగ్గుతో మొగ్గలా ముడుచుకుపోయే ఆమెను చూస్తూ ఆకలి మాటే మర్చిపోయేవాడతను. మరునాడు ఆదివారం శలవు కావడంతో ప్రతి శనివారం ఫస్టు షో ప్రోగ్రాం వుండేది. తను ఆఫీసు నుంచి వచ్చేసర్కి గుమ్మంలో దేవకన్యలా నిలబడి వుండేది తన రాక కోసం నిరీక్షిస్తూ. తను కూడా త్వరత్వరగా తెమిలి స్కూటర్ మీద థియేటర్‌కి వెళ్ళేవారు. ముందే ఆఫీసునుంచి టికెట్స్ తెప్పించేవాడు. రష్‌గావున్నా అంత ఇబ్బంది వుండేది కాదు. సినిమా అయిన తర్వాత హోటల్లో భోజనం చేసి ఇంటికి చేరేవారు. ఇద్దరి మనసుల్లోనూ ఏవేవో తీయని ఊహలు తారట్లాడేవి. ఇంటికి చేరుకోవడమే తరువాయి ఒకరి కౌగిల్లో ఒకరు... ఒకరిలో ఒకరు ఐక్యమైపోయేట్టుగా.

తెల్లారి బారెడు పొద్దెక్కేది మెలకువ వచ్చేసరికి. స్నానాదికాలు ముగించి పూజ చేసుకుంటూ వుండేది మంజుల ప్రకాశరావు లేచేసరికి. తను కూడా తయారై వచ్చేసరికి టేబుల్‌మీద వేడివేడి పొగలు గ్రక్కే టిఫిన్ ప్లేట్లతో రెడీగా వుండేది. ఇద్దరూ కబుర్లు చెప్పుకుంటూ కాఫీ టిఫిన్లు కానిచ్చేవారు. ఆ తర్వాత తను ఏ పేపరో... ఆఫీసు ఫైలో చూసుకొనేవాడు. ఈలోపు మంజుల భోజనం తయారుచేసేది. భోజనం టైంవరకూ ఏ చెస్సో, పేకో ఆడుతూ కూర్చునేవారు. చెస్‌లో తనను ఓడించడానికి ఎన్ని ప్రయత్నాలు చేసేది! ప్రతిసారీ తనే ఓడిపోవడంతో ఉడుక్కుంటూ కాయిన్స్ తన మీద గిరాటు కొట్టే ఆమెను చూడ్డం తనకెంతో ముచ్చటగా ఉండేది. మోదుగు పువ్వుల్లా ఎర్రగా మారిపోయిన కళ్ళు ఎంత అందంగా వుండేవి. కోపంతో అదిరే ఆ పెదాలు గులాబి మొగ్గల్ని గుర్తుకు తెచ్చేవి. విచ్చిన గులాబీల్లా ఎర్రబారిన బుగ్గలు ఎంతో ముద్దొచ్చేవి. అను అదే అంటే "ఛీ... ఎప్పుడూ అదే..." అంటూ అంత కోపంలోనూ సిగ్గుతో లోపలికి పరుగెత్తేది.

రోజులు సెకన్లులా సాగిపోయేవి. సంతోషంగా సాగిపోయే సంసారాలను చూస్తే భగవంతుడికి కూడా కన్నుకుడుతుందో ఏమో... కళకళలాడే కాపురాల్లో చిచ్చు రగిలించడమే, ఒకరికొకరుగా బ్రతికిన జంటల్ని క్రూరంగా వేరుచేయడమో....... ఇంతేగా ఆయన చేసే చైదాలు. మంజుల కాన్పు కష్టమై మగపిల్లాణ్ణి ప్రసవించి పసిగుడ్డు కన్ను తెరవకుండానే తను కన్ను మూసింది. పసిపిల్లాడులా ఏడ్చాడు ఆరోజు తను. అనుక్షణం గుర్తుకు వచ్చే ఆమె జ్ఞాపకాల్తో....... అన్నం పానం లేకుండా ఒంటరిగా గడిపేవాడు. ఎంతమంది ఎన్నివిధాల చెప్పినా వినేవాడు కాదు. కాలం మాన్పలేని గాయాలంటూ ఏమీ వుండవు కాబోలు. ఏడాదిక్కాని ఆ షాక్ నుంచి తేరుకోలేకపోయాడు. అప్పుడప్పుడు ఆఫీసు కెటండయినా వెళ్ళనట్లే లెక్క. అతని పరిస్థితికి జాలి పడిన పై అధికార్లు కూడా అతని సిన్సియారిటిని, వర్క్‌ని దృష్టిలో పెట్టుకొని చూసీ చూడనట్టుండిపోయారు.

అక్క బావల బలవంతం మీద, తనకి బాధ్యతగా మంజుల అప్పగించిన పసివాడి ఆలనా పాలనా చూసుకోవడానికి తప్పనిసరిగా పెళ్ళి చేసుకున్నాడు. సరోజ పెళ్ళయిన కొత్తల్లో పసివాణ్ణి ప్రేమగానే చూసుకున్నా ఆమెకి ఓ కూతురు, కొడుకూ పుట్టేసరికి వినయ్ అంటే చిరాకుపడడం మొదలుపెట్టింది. తనకు గుర్తుగా మంజుల మిగిల్చి పోయిన ఆ పసివాణ్ణి సరోజ చిన్నచూపు చూడడం ఎంతో బాధగా అన్పించేది. అందుకేవాణ్ణి వేరే ఎక్కడయినా ఉంచి పెంచితే బాగుండుననుకొనే వాడు. ఏదైనా బోర్డింగ్ స్కూల్లో చేర్పినా, తల్లి లేని లోటు తీర్చగలిగేది ఎవరు? ఆ ఆప్యాయతను పంచి యివ్వగలిగేది ఎవరు?


అరుణ కథ వినగానే తన బాబును పెంచడాన్కి తగిన మనిషిగా భావించాడు. ఆమాటే ఆమెతో అన్నాడు. మొదట ఆ బాధ్యత స్వీకరించడానికి భయపడినా, సంఘం దృష్టిలో తానొక పతిత నని తెలిసీ, తనని ఆదరించడానికి ముందుకు

With the best complements from:

DECCAN CONTAINERS

Manufacturers of Corrugated Boxes, Rolls etc.

8/5, IDA, Nacharam, HYDERABAD



## కాంబినేషన్

జగపతిబాబు వల్స్ యస్వీకృష్ణారెడ్డికి తెలిసినట్టుగా మరొకరికి తెలీదు అంటే అతిశయోక్తి కాదేమో... అందుకే శుభలగ్నం, మావి చిగురు లాంటి సంచలన విజయాల్ని అందించగలిగాడు. అయితే పెళ్ళిపీటలు చిత్రం మాత్రం ఊహించనివిధంగా డిజప్పాయింట్ చేసింది. అన్నివిధాలా జగపతిబాబుకి అనుకూలమైన కథని 'బడ్జెట్ పద్మనాభం'గా మలచి ప్రేక్షకులకందించాడు యస్వీ. టైటిలు తప్ప సినిమా అంతా బావుంది. మళ్ళీ ఏ సినిమా కోసమో సీరియస్‌గా ఆలోచించుకుంటున్నారు.

వచ్చిన అతని సహృదయతకు చలించిపోయింది చెల్లెమ్మా." అని పిలిచిన ఆప్యాయతకు కరిగిపోయింది. తన కథ విన్నా అసహ్యించుకోక 'మనిషి'గా చూసిన అతని మహనీయతకు కృతజ్ఞతగా ఆ బాధ్యతని అంగీకరించింది ఆమె.

ప్రకాశరావు నిర్ణయం విని నలుగురూ నాలుగు రకాలుగా అన్నారు. "ఆమె చరిత్ర తెలిసివుండీ బాబుని ఆమె పెంపకంలో వుంచడం శ్రేయస్కరం కాద"న్నారు.

"ఆమె బ్రతుకు నీడలు రాక్షస నీడల్లా బాబుపై ప్రసరిస్తా"యన్నారు. "అసలలాంటివాళ్ళని చేరదియ్యడమే తెలివితక్కువ"న్నారు "ఏవేవో అల్లిన కథలు చెప్పేసరికి నమ్మడమేనా" అన్నారు. "మొదట్లో ఎంతో మంచితనాన్ని ప్రదర్శించి తర్వాత డబ్బో, దస్కమో అందించుకొని పారిపోతారు. ఇలాంటివి ఎన్ని చూడడంలేదు తెల్లారిలేస్తే.." అని ఎగతాళిగానూ మాట్లాడారు.

అందరికీ చిరునవ్వులే సమాధానంగా చెప్పాడు ప్రకాశరావు. ఆమె అమాయకమైన చూపుల్లో వంచన కొంచెమైనా కన్పించలేదు. డబ్బు ముసుగులో పెద్దమనుష్యుల్లా చెలామణి అయిపోయే దర్జాదొంగలచేత వంచింపబడిన ఆమె తనని మోసం చెయ్యదని గట్టిగా నమ్మాడు. కాకి పొదిగిన కోయిల కాకి లక్షణాలనేమీ సంతరించుకోవడం లేదు. తియ్యగా పాడుతూనే వుంది. వసంతాగమనంలో స్వాగతగీతాలనాలపిస్తూనే వుంది. అదే సంతోషాన్ని తానూ నమ్మాడు. అందుకే ఎవరు కాదన్నా... ఎందరు భయపెట్టినా పసివాణ్ణి ఆమె చేతుల్లో పెట్టాడు. సరోజతో అంతా వివరంగా చెప్పాడు. మొదట నిష్ఠూరంగా మాట్లాడినా, అనుమానాలు వ్యక్తపరచినా తనకి పిల్లవాడి బెడద తప్పిందనే భావంతో యింకేమీ మాట్లాడలేదు తర్వాత.

ఉద్యోగ నిమిత్తం ఎక్కడెక్కడో తిరిగినా అరుణ, వినయ్‌లను మాత్రం వైజాగ్‌లోనే ఉంచేశాడు. తనే వచ్చి వెడుతూ వాళ్ళ యోగక్షేమాలు చూస్తుండేవాడు. ఏలోటూ రానీకుండా అన్నీ అమర్చేవాడు. తను ఒక్కడే కొడుకు కావడంతో తోబుట్టువుల అనురాగం తెలీని తనను నోరారా 'అన్నయ్యా' అని పిలుస్తూ ఆ లోటు తీర్చింది అరుణ.

అరుణ పెంపకంలో పేరుకు తగిన విధంగా పెరిగాడు వినయ్‌మోహన్. స్వంత తల్లిలా పెంచినా తానొక ఆయాగా నియమింపబడ్డానన్న విషయం మాత్రం ఎప్పుడూ మర్చిపోలేదు ఆమె. తండ్రిపట్ల గౌరవం, పెద్దలయెడ వినయవిధేయతలు చిన్నతనం నుంచీ అలవర్చింది. చదువులోనే కాక ఆటపాటల్లోనూ మొదటివాడుగా ఉండేవాడు వినయ్. చదువులో చురుకుదనం గమనించి అతణ్ణి డాక్టర్ చదివించాడు ప్రకాశరావు. వైజాగ్‌లోనే స్వంతంగా ప్రాక్టీస్ పెట్టుకోవాలనుకున్నాడు వినయ్. కానీ, అనుకోనివిధంగా ఒకరోజు బస్ యాక్సిడెంట్‌లో అరుణ చచ్చిపోయింది. ఆమె మరణం వినయ్‌కి అశనిపాతమైంది. ఏదో తెలియని విరక్తి ఆవరించిన వినయ్ మిలటరీలో చేరిపోయాడు.

సరోజ చేసిన అతిగారాబం వల్ల ఆమెకు పుట్టిన పిల్లలిద్దరూ చదువులో వెనకబడ్డారు. స్నేహితులు, పార్టీలు అంటూ తను సంపాదించిన సొమ్ముని ఖర్చు పెట్టడమే ధ్యేయంగా మెలగసాగారు. తను మందలించబోతే "చిన్నపిల్లల్ని మరీ అంతగా కోప్పడతారేమిటి. మనకేం లేదా... పోదా..." అంటూ వాళ్ళ ఎదుటే తనపై విరుచుకుపడేది సరోజ. చివరికి వాళ్ళ వివాహాల విషయంలో కూడా తనని కలుగజేసుకోనియ్యలేదు. తనకి నచ్చిన సంబంధాల్నే చేసింది. అల్లుడు కూతురు ఏకమై ఆస్థిలో వాటా కావాలంటే వాళ్ళపైన కక్ష గట్టి తోడబుట్టిన చెల్లెలనైనా చూడక యాక్సిడెంట్‌లో చంపించాడు కొడుకు.

కోడలు పెట్టే చిత్రహింసల్ని, కోడల్ని వెనకేసుకువచ్చే కొడుకు మాటల్ని భరించలేక తను వినయ్‌కి చేసిన అన్యాయానికి భగవంతుడు తగిన శిక్ష విధించాడని కుమిలిపోతూ....ఓ రోజు నిద్ర మాత్రల్ని ఎక్కువగా మింగి శాశ్వతంగా నిద్రపోయింది సరోజ.

గత చరిత్ర చిహ్నాలుగా మిగిలే శిథిలాల మాదిరి తను మిగిలిపోయాడు ఇంకా!

ఈ విషయాలేవీ వినయ్‌కి తెలియనీయలేదు తను. తనను ప్రేమగా చూడకపోయినా పినతల్లి సరోజన్నా, సవతి తమ్ముడు, చెల్లెలు అన్నా ఎంతో అభిమానం వినయ్‌కి. తను వ్రాసే ప్రతి వుత్తరంలోనూ చిన్నమ్మ, తమ్ముడు, చెల్లెలు అంటూ వాళ్ళ గురించి వ్రాసేవాడు. ఎప్పుడైనా తనతో ఇంటికి తీసుకువస్తే వాళ్ళు విసుక్కున్నా ఎంతో ప్రేమగా పలకరించేవాడు వాళ్ళని. అంత మంచితనాన్ని అలవర్చింది అరుణ.

శలవు మీద ఇంటికి వచ్చిన వినయ్ సంగతి విని చిన్నపిల్లాడులా ఏడ్చాడు. "తమ్ముడు సరిగా చూడడంలేదన్న విషయం నాకు తెలిసివుంటే చిన్నమ్మనూ, మిమ్మల్నీ నాతో తీసుకువెళ్ళేవాణ్ణి కదా. ఎందుకు చేతులారా చిన్నమ్మను చంపేశారు నాన్నా" అంటూ బాధపడ్డాడు. ఆస్థికోసం వచ్చాడేమోనన్న అనుమానంతో అవమానించబోయిన తమ్ముణ్ణి , మరదల్ని చిరునవ్వుతో చూస్తూ "మీరు కొరుకొనే ఆస్థికోసం రాలేదు తమ్ముడు. మీరు వద్దనుకుంటూ భారంగా భావిస్తున్న 'ఆస్థి'ని, మీ రాశించే ఆస్థిని... దాన్ని అనుభవించేందుకు మనకి ఈ జన్మ నిచ్చిన 'ఆస్థి'కోసం వచ్చాను. నాకీ సంపద చాలు తమ్ముడూ!" అని అక్కణ్ణుంచి తనని తీసుకువచ్చేశాడు వినయ్.

"అదేమిటి నాన్నా! వానజల్లుపడుతోంది. ఈ చలిలో బయటపడుకున్నారేమిటి. పదండి లోపలకి" అంటున్న కొడుకు మాటలకి ఈ లోకంలోకి వచ్చాడు ప్రకాశరావు.

తెల్లటి వెలుగుల్ని విరజిమ్ముతున్న ట్యూబ్‌లైట్ కాంతుల్లో మంచితనం... మానవత్వం మూర్తీభవించిన వినయ్ ముఖం అనిర్వచనీయమైన కాంతుల్ని వెదజల్లుతూ, వెలుగుతున్నట్లుగా వుంది. తండ్రిని మెల్లగా కుర్చీలోంచి లేపి భుజాల చుట్టూ చేతులు వేసి లోపలికి నడిపించాడు వినయ్ మోహన్.